# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 16 జూలై 2024




జలజీవన్ మిషన్ ద్వారా జరిగోన ప్రాజెక్టు నుంచి సంబేపల్లె మండలంలోని ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేలా నివేదికలు సిద్ధం చేసి పంపినట్లు రాష్ట్రష రవాణా యువజన క్రీడా శాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## సీనియర్ హాకీ క్రీడాకారులకు సన్మానం

పులివెందుల, జూలై 15, ప్రభాతవార్త ః



పులివెందులలోని ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో ఈనెల 10వ తేదీ నుండి జరుగుతున్న రెండవ జాతీయ జూనియర్ సౌత్‌జోన్ బాలుర, బాలికల హాకీ టోర్నమెంట్ సందర్భంగా సోమవారం సాయంత్రం కమ్యూనిటీ భవనంలో కడప హాకీ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రవిచంద్ర, జిల్లా సెక్రెటరీ శేఖర్, కడప హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివసాఉలు, జిల్లాలోని 50మంది సీనియర్ హాకీ క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ అసోసియేషన్ వారు సీనియర్ హాకీ క్రీడాకారులను గుర్తించి సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ క్రీడాకారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోతాదు...మించుతున్నారు...

- నియోజకవర్గంలో బారీగా యూరియా వినియోగం - భూసారం దెబ్బతింటుందంటున్న నిపుణులు - తగ్గించేందుకు వ్యవసాయ అదికారుల చర్యలు

మదనపల్లె, జులై 15 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ ప్రాంతాల్లోని రైతులు యూరియా వినియోగం భారీగా పెరిగింది. వ్యవసాయ నిపుణులు చేసిన సర్వేలో ఈ విషయం బయటపడింది. రైతులు త్వరగా వరి పెరిగేందుకు యూరనియాను ఎక్కువుగా వినియోగిస్తున్నారు. దీని వల్ల భూముల్లో భూసారం దెబ్బతినడంతో పాటు పురుగులు ఆశిస్తున్నాయని వ్యవసాయ నిపుణులు, అదికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అవగాహన కల్పి ంచే ప్రయత్నం చేస్తున్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులను కోరుతున్నారు. ఇటీవల వర్షాలు బాగా పడడంతో డివిజన్‌లోని అన్ని మండలాల్లో పంటల విస్తీర్ణం బాగా పెరిగింది. ప్రతి మండలంలో ఈ ఏడాది పంటలు ఎక్కువుగా వేశారు. ఈ పంటల కోసం డివిజన్‌లోని అన్ని మండలాల రైతులు ఎరువులను ఎక్కువుగా వినియోగించారు. సగటు వినియోగం కన్నా ఎక్కువుగా వినియోగిస్తున్నారు. పంటలు త్వరగా పెరగాలని, దిగుబడి ఎక్కువ రావాలని వీటిని వినియోగిస్తున్నారు. పంటలు బాగా పెరుగుతుండడం వల్ల వ్యవసాయ నిపుణులు పంటలను డివిజన్‌లోని పంటలను పరిశీలించారు. ఎరువులు, పురుగుల మందుల వినియోగాన్ని కూడా పరిశీలించారు. మదనపల్లె డివిజన్‌లోని పెద్ద పెద్ద మండలాలు మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, పీలేరు, తంబళ్ళపల్లె, పెద్దమండ్యం, కొత్తకోట, మొలకలచెరువు, గుర్రంకొండ, కలకడ, బాకరాపేట వంటి మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో పంటలకు యూరియాను అధికంగా వాడుతున్నట్లు గుర్తించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని నిపుణలు ప్రభుత్వానికి నివేదించారు. ఎరువుల మోతాదుకు మించి పంటలకు వేస్తే భూసారం దెబ్బతింటుందని మళ్ళీ పంటలు వేస్తే దిబుగడి రాదని నిపుణులు తెలుపుతున్నారు. జిల్లాలో ఎరువులు, పురుగుల మందులు వినియోగించడం వల్ల దిగుబడి రాకపోగా రైతులపై అదనపు భారం పడుతుందంటున్నారు. ఇదే రకంగా ఎరువులు వేయడంతో పంటలు దెబ్బతినడంతో పాటు పురుగుల ఆశిస్తాయని తెలిపారు. వరి పంటలతోపాటు మరి కొందరు రైతులు మొక్కజొన్న పసుపు, జొన్న, సజ్జ, రాగి పంటలతోపాటు ఇతర పంటలను వేశారు. వరి సాగు చేస్తున్న రైతులు కాంప్లెక్స్ ఎరువుతో పాటు ఎకరాకు మూడు బస్తాల యూరియాను వాడుతున్నారు. ప్రతి పంటకు దాదాపు నాలుగు బస్తాల ఎరువులను వేస్తున్నారు. వరిపంటకు ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువుతో పాటు రెండు బస్తాల యూరియా సరిపోతుందని నిపుణులు చేప్పుకొస్తున్నారు. వరికే కాకుండా



ఇతర పంటలకు కూడా యూరియాను అధిక మోతాదుల్లో వినియోగిస్తున్నారు. శాస్త్రవేత్తలు నిర్ణయించిన దానికన్నా రైతులు ఎక్కువుగా వినియోగించడం వల్ల భూముల్లో సారం దెబ్బతిని భవిష్యత్తులో పంటలు వేసినా దిగుబడి రాని పరిస్థితి ఉంటుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదిఏమైనా పంటలు బాగా పండాలని, కాపు బాగా రావాలన్న ఉద్దేశ్యంతో యూరియాను అధికంగా వాడుతున్నారు. ఇలాంటి రైతులకు సంబంధిత అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అవుట్ సోర్స్ ఉద్యోగుల తొలగింపునకు రంగం సిద్ధం ?



రాజంపేట, జులై 15, ప్రభాతవార్త :

ఎపీయండిసి సంస్థలో అవుట్‌సోర్స్, కాంట్రాక్ట క్రింద పని చేస్తున్న ఉద్యోగులను తొలగించేందుకు ఆ సంస్థ యాజమాన్య రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వివిధ ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ సంస్థ ఏటా ప్రభుత్వానికి వేలకోట్ల ఆదాయాన్ని గడించి పెడుతూ ప్రపంచంలోనే మంగంపేట ముగ్గురాయికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టింది. అయితే గతంలో పెద్దగా యంత్రాలు లేనప్పటికీ కేవలం 150 లోపే కార్మికులు, ఉద్యోగులు పని చేసి ఖనిజ ఉత్పత్తిని తీసేవారు. అయితే ప్రస్తుతం టెక్నాలజీ మారీ బారీ యంత్రాలతో ఖనిజ ఉత్పత్తి పనులు చేస్తున్నప్పటికీ వేల మంది అక్రమ మార్గంలో ఉత్యోగులను నియమించుకోవడం జరిగింది. 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కొంత మందిని అధికారుల సిఫారసుతోనూ నాయకుల పలుకబడులతోనూ ఉద్యోగనులను అవసరాన్ని బట్టి నియమించుకోవడం జరిగింది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే నెలరోజుల లోపే అప్పటి అధికారులు నియమించిన వందలాధి మందిని తొలగించడం జరిగింది. అయితే ఆ ప్రాంతంలో ఘనుల అభివృద్ధి కోసం ఉన్న స్థిర, చర ఆస్తులను కోల్పోయి ఘనుల అభివృద్ధి కోసం యావదాస్తిని దారాదత్తం చేసి డేంజర్ జోన్ పరిధిలోనికి వచ్చిన మంగంపేట పంచాయితీ లోని నిరాశ్రయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాల్సింది పోయి ఇళ్ల భూములు కోల్పోయిన నిరుపేదల కడుపులు కొట్టి అప్పటి నాయకులు వారికి కావాల్సిన వారి ప్రాంతాలకు చెందిన బంధు, అనుచర వర్గానికి చెందిన ఉద్యోగులను నియమించి కావాల్సిన వారికి లక్షల్లో జీతాలు నిర్ణయించడమే కాకుండా ఒక్క రోజు కూడా విధులకు వెళ్లకుండా లక్షల్లో జీతాలు వారికి చెల్లించిన ఘనత కూడా ఆ సంస్థ ఎండీకే దక్కిందని చెప్పవచ్చు గత 5 సంవత్సరాల పాలనలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఏది చెబితే అదే అధికారి చిరసా వహించి నేడు చిక్కుల్లో ఇరుక్కోవడం కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఇలాంటి అక్రమ మార్గంలో అవుట్ సోర్స్ ఉద్యోగాలు 5 సంవత్సరాల పాటు ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి పదుల సంఖ్యలో మంగంపేట, సీమకుర్తి, ద్వారకా తిరుమల,మద్యప్రదేశ్ తిరుపతి ప్రాంతాల్లో నియమిస్తూ వచ్చారు. ఇదే తంతు ఇటీవల ఎన్నికల కోడ్ పెట్టినప్పుడు కూడా ఓటరు కోసం ఎంపీ, ఎమ్మెల్యేలు ఎండీచే పాత రేట్లు వేసి జాయినింత్ ఆర్డర్‌లు ఇచ్చి కోడ్‌ను ఉల్లంగించి కూడా ఉద్యోగాలు ఇచ్చిన అవకాశాలు మరీ దారుణం. అక్రమంగా నాయకుల పలుకబడులతో ఇతర ప్రాంతాల నుండి నియమించిన అవుట్ సోర్స్ ఉద్యోగులను తొలగిస్తే ఆ స్థానాల్లో బాధితులైన ఇండ్లూ, భూములు కోల్పోయి నిరాశ్రయులైన మంగంపేట డేంజర్ జోన్ వాసులకు ఈ ప్రభుత్వంలో నైనా న్యాయం జరుగుతుందని కోరుతున్నారు.

ప్రజల సమస్యల అర్జీల పరిష్కారంలో

# అశ్రద్ధ చూపరాదు

- జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్



రాయచోటి, జులై 15, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్ (జేసీ) ఫర్మన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో సత్యనారాయణలు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్, ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్డీఏ ప్రభుత్వంలోనే

# నాణ్యమైన వైద్యం సాధ్యం

- మెడికల్ కళాశాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

పులివెందుల, జూలై 15, ప్రభాతవార్త ః

కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం సాధ్యమని, పులివెందుల మెడికల్ కళాశాల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పులివెందులలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం నందు ఆయన ప్రజాదర్బార్ నిర్వహించిన అనంతరం పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన మెడికల్ కళావాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔట్‌పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాల గురించి సిబ్బందితో సమావేశం నిర్వహించి చర్చించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తెస్తే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.విఘ్నేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వినయ్, డాక్టర్ రమణయ్య, వైస్ ప్రిన్సిపల్ మహేష్, డాక్టర్ వరలక్ష్మి, తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, బీజేపీ నాయకులు దాసరి భానుప్రకాష్ పాల్గొన్నారు.



## కాలనీలో కాంపౌండ్ గోడను కూల్చిన

# తహసీల్దారుపై చర్యలు తీసుకోవాలి

- కబ్జా రాయలను వదిలి పేదలను పట్టుకున్న తహసీల్దార్

- బాధితుల ఆవేదన



రాయచోటి, జులై 15, ప్రభాతవార్త:




జగనన్న కాలనీలో నిరుపేదలకు ఇచ్చిన స్థలాలను అధికారుల మాటున లక్షలు విలువ చేసే జాగాలను కాజేసి గట్టు చప్పుడు కాకుండా బంగ్లాలు కట్టుకొని దర్జాగా తిరుగుతున్న ఆల్ పార్టీ దొరలను వదిలి ఒక టిన్నర సెంటు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నిర్మించుకొని జీవిస్తున్న ఒక శ్రామికుని ఇంటి ముందున్న ఆరడుగుల గోడను రాయచోటి తహసీల్దారు ఏమాత్రం కరుణ లేకుండా కూలగొట్టడం విమర్శలకు దారితీస్తోంది. వివరాల్లోకి వెళ్తే రాయచోటి - సుండుపల్లె రోడ్డులోని మోడల్ స్కూలుకు ఎదురుగా 700 ఇళ్లతో నిర్మితమైన జగనన్న కాలనీలో ఇళ్లు కటుకొని జీవనోపాధి కోసం రిగ్గు బండి పెట్టుకొని వసంత, ప్రతాప్‌రెడ్డి జీవిస్తున్నారు. ఈ కాలనీ ఏర్పాటు కోసం తన రిగ్గు బండితో పనిచేసిన రూ.3లక్షలు ఇప్పటికీ అప్పటి ప్రభుత్వం ఇవ్వలేదని కనిపించిన అధికారినల్లా ప్రతాప్‌రెడ్డి మొరపెట్టుకున్నాడు. కాలనీలో ప్రజలకు కానీ, రోడ్లకు కానీ ఎలాంటి అడ్డం లేని ఆరడుగుల ఖాళీ జాగా తన ఇంటి ముందు ఉండగా పని ముట్లు, కోళ్లను సంరోఇంచుకోవడానికి గోడ నిర్మించుకున్నానని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మొదట అయిదు సంవత్సరాలు వైసీపీలో ఉండి ఎన్నికల కంటే ముందు టీడీపీలోకి వచ్చిన వారు వారి పెత్తనం కోసం అధికారులకు చాడీలు చెప్పి నన్ను బలిచేశారని వాపోయాడు. ఇదే జగనన్న కాలనీలో అధికారుల అండదండలతో 70% కబ్జా చేశారని ఈ విషయం గురించి రాయచోటి తహసీల్దారు విచారించకకుండా కాలనీ ఏర్పాటు కోసం రిగ్గు బండితో పనిచేసిన రూ.3లక్షలు డబ్బు నష్టపోయిన నన్ను అవమాన పరుస్తూ నా ఇంటి గోడలు కూల్చారని ఈ విషయాన్ని గౌరవ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అన్నమయ్య జిల్లాను

# కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలి

- జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్

రాయచోటి, జులై 15, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ వైద్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జేసీ అధ్యక్షతన కుస్తు వ్యాధిగ్రస్తులను గుర్తించే జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జులై 18 నుంచి ఆగస్టు 2 వరకు కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. ప్రతి పీహెచ్‌సీ కేంద్రంలో ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండీటటీ మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా.కె.కొండయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 1237 టీంలను ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్షణాలు పరిశీలిస్తారన్నారు. ఆరోగ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం కుష్టు వ్యాధి ప్రచార పోస్టర్లను, పాంప్లెట్లను జేసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ సత్యనారాయణరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.శైలజ, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డా.విష్ణువర్ధన్‌రెడ్డి, పారామెడికల్ అధికారి రవికుమార్, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు శంభు ప్రసాద్, వేణుగోపాల్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




# వాహన చోదకులు హెల్మెట్ ధరించాలి

పులివెందుల, జూలై 15, ప్రభాతవార్త ః

ప్రతి వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పులివెందుల ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పులివెందులలోని నలంద జూనియర్ కళాశాల విద్యార్థులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపే వాహన చోదకులు, వెనుక కూర్చుని ప్రయాణించే ప్రయాణికులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోకపోవడం వలన జరిగే ప్రమాదాల గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్‌రైడింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకటస్వామిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పీర్ల పండుగకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తాం - సిఐ

చిన్నమండెం, జూలై 15, ప్రభాతవార్త :

మొహరం ఉత్సవాలలో భాగంగా ఈనెల 16,17 తేదీలలో జరగనున్న గంధపు పీరు బాషికం మెరువని, పీరు మెరువనికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని రాయచోటి ఇన్‌చార్జి రూరల్ సిఐ భాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీర్ల మఖాన్ వద్ద బందోబస్తు ఏర్పాటు నిమిత్తం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగను హిందూ, ముస్లీం సోదరులు కలిసి ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## ఇంటి పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం

కలికిరి, జులై 15, ప్రభాతవార్త:



పంచాయతీల్లోని గ్రామాల ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోనే అంటువ్యాధులు దూరం అవుతాయని స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గాయత్రిలు ప్రజలకు సూచించారు. సోమవారం పంచాయతీలోని గజ్జలవాండ్లపల్లె, వీరవాండ్లపల్లె, మాదిగపల్లె గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మురుగునీరు తొలగించి బ్లీచింగ్ చల్లించి క్లోరినేషన్ చేయించారు. అనంతరం అంటురోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనీఫారాణి, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదా, ఆశా కార్యకర్త మంజుల, సర్వేయర్ సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన మోడల్ స్కూలు విద్యార్థి

రామాపురం, జులై 15, ప్రభాతవార్త:



2024-25 విద్యా సంవత్సరానికి గాను ట్రిపుల్ ఐటీలో కౌన్సెలింగ్‌లో రామాపురం మోడల్ స్కూలు విద్యార్థి భవానీ శంకర్ సీటు సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలాదేవి తెలిపారు. నల్గొండ పంచాయతీ బీసీ కాలనీకి చెందిన భవానీ శంకర్ తమ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివి 2024 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 576 మార్కులు సాధించిన భవానీ శంకర్ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం సంతోషంగా ఉందని భవాని తల్లిదండ్రులు తెలిపారు.

## జిల్లా ఇ. అ. సంఘ మీడియా సెక్రటరీగా రాము

తంబళ్లపల్లె, జులై 15, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో సోమవారం జరిగిన ఇంజినీరింగ్ అసిస్టెంట్ సంఘం ఎన్నికల్లో మీడియా సెక్రటరీగా రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్ ఆధ్వర్యంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు జిల్లా మీడియా సెక్రటరీ ఘనంగా సన్మానించారు. రాము మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాము ఎంపికపై ఎంపీడీవో కృష్ణమూర్తి, యుఆర్‌డీ దిలీప్‌కుమార్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ వివేకానంద, టైపిస్ట్ చంద్రకళ, సిబ్బంది రహీం, నాగరాజు, ఫామిదలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషాద్రి, సుజాత, హిమబిందు, ఖాదరపల్లి, మంజునాథ్, నాగభూషణ్, సురేఖ, నాగమణిలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె సచివాలయం ఆకస్మిక తనిఖీ

తంబళ్లపల్లె, జులై 15, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం 1వ సచివాలయాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది హాజరుతో పాటు వారి పనితీరుపై ఆరా తీశారు. తంబళ్లపల్లె పంచాయతీ ప్రధాన వీధుల్లో వీధిలైట్లు లేకపోవడంపై ఆయన కార్యదర్శి సుబ్రమణ్యంను సంజాయిషీ అడిగారు. అదే విధంగా పారిశుద్యంపై దృష్టి సారించాలని నియోజకవర్గ కేంద్రమైన తంబళ్లపల్లెలో తాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలన్నారు. అదే విధంగా తంబళ్లపల్లె పంచాయతీ ఇంటి పన్నులు, ఇతర ఆదాయ వనరులపై దృష్టి సారించాలన్నారు. ఈ తనిఖీలో కార్యదర్శితో పాటు బిల్ కలెక్టర్ పద్మ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టా మహేష్ యాదవ్‌ను కలిసిన గుత్తి వీరనారాయణ

చాపాడు, జూలై 15, ప్రభాతవార్త:



మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మండలంలోని భద్రిపల్లె గ్రామ సర్పంచ్ గుత్తి మల్లీశ్వరి భర్త, టిడిపి నాయకులు గుత్తి వీరనారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సోమశిల వెనుక జలాలను బద్వేలుకు మరలించాలి

బద్వేలు, జూలై 15 ప్రభాతవార్త :



సోమశిల వెనుక జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోపవరం, అట్లూరు, బద్వేలు మండలాలకు నీరందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితేష్‌రెడ్డిలు విన్నవించారు. సోమశిల పర్యటకు వచ్చిన నేపథ్యంలో మంత్రిని కలిసి రైతాంగ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సోమశిల వెనుక జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోపవరం, అట్లూరు చెరువులను నింపుతూ బద్వేలు పెద్ద చెరువుకు ఒక టీఎంసీ నీరు ఇచ్చేలా ప్రతిపాధనలు ఇచ్చారన్నారు. దీనిపైన దృష్టిపెట్టి ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షనమే పరిష్కరించాలన్నారు.అలాగే బ్రహ్మంసాగర్ నుంచి నియోజకవర్గంలోని చెరువులకు కాలువలను అనుసంధానం చేసి ప్రతి చెరువు నిండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మంసాగర్ నుంచి ఆర్‌టీపీపీకి వెళ్లే నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతం రైతాంగంపై ఆధారపడి జీవిస్తున్నందున రైతులకు ప్రధానంగా నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయని గత కొద్దిరోజులుగా పంటలు కూడా పండించుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. ఇటు బ్రహ్మంసాగర్, అటు సోమశిల రెండు ప్రాంతాలనుంచి సమృద్దిగా నీరు అందిస్తే బద్వేలు ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ది చెందుతుందన్నారు. ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మీ సహాయ సహకారాలతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ది చేసేందుకు కృషిచేస్తామని విజయమ్మ, రితేష్‌రెడ్డిలు విజ్ఞప్తిచేశారు. అలాగే గతంలో నీరు-చెట్టు కింద చేసిన పనుల బిల్లులను అందేలా చూడాలని కోరారు.

## విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

బద్వేలు అర్బన్, జూలై 15 ప్రభాతవార్త :



గతకొన్ని రోజులుగా బద్వేలు ప్రాంతంలో ఎక్కడ చూసినా విషజ్వరాలు, జలుబు, దగ్గు లాంటి వ్యాధులు విజృంభించడం వలన నిరుపేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో సుబ్బారెడ్డి హాస్పిటల్ డాక్టర్ మాచునూరు సుబ్బారెడ్డి, డాక్టర్ మాచునూరు సౌమ్యారెడ్డిల ఆధ్వర్యంలో బోవిళ్లవారిపల్లె గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి పలువురు ప్రజలకు ఉచిత మందులను అందజేసి షుగర్, బీపీ లాంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ సౌమ్యారెడ్డిలు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని, నీటితొట్లు, ట్యాంక్‌లు ఎప్పటికపుడు పరిశుభ్రం చేసుకోవాలని అపుడే ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చన్నారు. ఆరోగ్య సమస్యలు సంభవించినపుడు వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలని బద్వేలులో సుబ్బారెడ్డి హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్యసేవలందించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. ప్రతిరోజు తమ హాస్పిటల్ ఉచిత బిపి, షుగర్ పరీక్షలు చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టోర్ పత్తి నరసింహ సుబ్రమణ్యంతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బద్వేలు అర్బన్, జూలై 15 ప్రభాతవార్త :

ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామంలో దళిత కులానికి చెందిన కదిరి ప్రభాకర్‌పై వేడి నూనె పోసి గాయపరిచిన గజ్జల వెంకటసుబ్బారెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని బద్వేలుకు చెందిన దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెన్న పేరూరు గ్రామంలో వెంకటసుబ్బారెడ్డి ఇంటి వద్ద నుంచి అరుగుపై కూర్చున్న పాపానికి అతనిని ధూషిస్తూ కొట్టడంతో ఇదేమని ప్రశ్నించిన ప్రభాకర్‌పై నూనె పోయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డ సుబ్బారెడ్డి అరెస్టు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వం వచ్చినా దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు చేపట్టడంలో విఫలమవుతున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత సంఘం సీనియర్ నాయకులు కేశవయ్య, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## జరికోన నుండి జలజీవన్ ద్వారా సంబేపల్లికి తాగునీరు

సంబేపల్లె, జులై 15, ప్రభాతవార్త:

జలజీవన్ మిషన్ ద్వారా జరికోన ప్రాజెక్టు నుంచి సంబేపల్లె మండలంలోని ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేలా నివేదికలు సిద్ధం చేసి పంపినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం విజయవాడలోని మంత్రి పేసీలో సంబేపల్లి మండల అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. సంబేపల్లె మండల అభివృద్ధిలో భాగంగా తాగునీరు, రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టకపోగా ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. సంవత్సరంలో జరికోన నుంచి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వేసవిలో మండల వ్యాప్తంగా తాగునీరు సమస్యలు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని తెలియజేసినట్లు చెప్పారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించిన మాజీ జడ్పీటీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగారెడ్డి, రౌతుకకుంట ఖాదర్ బాషా, రెడ్డి మల్ల భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, నాగార్జునరెడ్డి, పలువురు టీడపీ నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీకి ప్రసవం చేసిన 108 సిబ్బంది

చిట్వేలి, జులై 15, ప్రభాతవార్త:



చిట్వేలి మండలం పెద్దూరు ఎస్టీ కాలనీకి చెందిన నిండు గర్భిణీ శివనాగకు సోమవారం ఉదయం ప్రసవం నొప్పులు రాగా 108 సిబ్బందికి సమాచారం అందించారు. ఆసుపత్రికి చేరే క్రమంలో ప్రసూతి నొప్పులు అధికం కావడంతో వాహన (ఈఎంటీ) అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు వీరాంజనేయులు, వాహన పైలెట్ కాకి శ్రీనివాసులు చాకచక్యంగా వ్యవహరించి వాహనంలోనే సురక్షితంగా ప్రసవం చేశారు. బాధితురాలు మగ బిడ్డకు జన్మనిచ్చింది. తదుపరి పీహెచ్‌పికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యులు, మండల ప్రజలు 108 సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## పరిశుభ్రతతో దోమల నివారణ

పులివెందుల రూరల్, జూలై 15, ప్రభాతవార్త :



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలను నివారించవచ్చని లయోలా కళాశాల విద్యార్థులు అన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా లయోలా కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులు మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురంలో సోమవారం డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలువల్లో ఉన్న మురుగును, చెత్తా చెదారాన్ని విద్యార్థులు తొలగించారు. పరిసరాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే దోమలు ప్రబలి జ్వరాలు ప్రజలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే మా అభిమతం

పులివెందుల, జూలై 15, ప్రభాతవార్త :



కార్యకర్తల సంక్షేమమే మా అభిమతమని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడవద్దని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తన స్వగృహంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజలు కూడా భారీగా తరలివచ్చి వారి సమస్యలపై అర్జీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం అని, నిత్యం ప్రజల్లోనే ఉంటానన్నారు. ప్రతి కార్యకర్త అధైర్య పడవద్దని, మళ్లీ 2029లో మన ప్రభుత్వం వస్తుందని, ఓపిక పట్టండి అన్నారు. ఒక మూడు నెలలు మూడు నెలలు వేచి చూద్దాం.. అని ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంపై వైకాపా తరపున ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమాలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

వేంపల్లె, జూలై 15, ప్రభాతవార్త :



రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. జగన్ పార్టీ ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.12500 ఆర్థిక సహాయం చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొని అధికారంలోకి వచ్చాక రూ.5వేలు కోతపెట్టి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6వేలు కలుపుకుని మే మాసంలో రూ.7500, అక్టోబరులో రూ.4వేలు, జనవరిలో రూ.2వేలు వంతున మూడు విడతలుగా ఇచ్చేదన్నారు. రైతు భరోసా పథకం బదులు తాము అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం అందిస్తామని టీడీపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందని తులసిరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల గడిచిందని, ఇంతవరకు రైతుల ఖాతాలో 20పైసలు కూడా జమ చేయలేదన్నారు. ఒక వైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమై, ఏరువాక పౌర్ణమి కూడా అయిపోయిందన్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, ఆర్థిక సాయం కోసం రైతన్నలు ఎదురు చూస్తున్నారన్నారు. రైతులను ఆదుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఆర్థిక సాయం అందించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## జీపీఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

బద్వేలు, జూలై 15 ప్రభాతవార్త :



గ్యాంరటీ పెన్షన్ స్కీమ్ చట్టం అక్టోబవర్ 20, 2023వ సంవత్సరం నుంచి అమలవుతుందని దీనిని రదుద చేయాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ కడపజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవిశంకర్, విద్యాధర్‌లు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం సీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా తెరపైకి తెచ్చిన లోప భూయిష్టమైన జీపీఎస్‌ను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయడం విచారకరమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టాన్నిచే జీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. ఎన్నికలలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ప్రబుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు పిలిచి చర్చించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

దువ్వూరు, జూలై 15, ప్రభాతవార్త:

మండలంలోని గుడిపాడు కేంద్రానికి చెందిన శ్రీ శంకరాచార్య పాఠశాల విధ్యార్థులు రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మూలె రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 15వ తేదిన మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి పోటీలకు పాఠశాల నుండి 27 మంది విధ్యార్థులు క్రీడా ఉపాధ్యాయుడు సంజీవరాయుడు ఆధ్వర్యంలో పాల్గొనగా వారందరూ ఈ నెల 26, 27తేదీల్లో నంద్యాల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన విధ్యార్థులను మరియు క్రీడా ఉపాధ్యాయుడిని పాఠశాల యాజమాన్యం అభినందించింది.




# పాత ఫర్నీచర్‌కు కొత్త హంగులద్దుతూ..

ఇంట్లో పాతబడిపోయిన ప్రతిదీ వృథాగానే పరిగణిస్తాంఞ ఫర్నిచర్‌తో సహా! కొంతమంది వీటిని తక్కువ ధరకు అమ్మేసి కొత్తవి కొనుగోలు చేస్తే.. మరికొందరు పాతవి మాకెందుకులే అన్నట్లుగా బయట పడేస్తుంటారు. ఇలాంటి ఫిర్నిచర్ పీసెస్ కొన్నిసార్లు రోడ్డు పక్కన కూడా దర్శనమిస్తుంటాయి. దీనివల్ల చెత్త పేరుకుపోవడంతో పాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందని నగ్రహించిన ఓ అమెరికన్ మహిళ ఓ అద్భుతమైన ఆలోచన చేసింది. పాత ఫర్నిచర్‌ని సేకరించి.. వాటిని రీసైక్లింగ్ చేసి కొత్త హంగులద్దుతోంది. వీటిని విక్రయిస్తూ నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. అటు వృథాను అరికడుతూనే ఇటు ఎకో-ఫ్రెండ్లీగా ఉండడం మంచి ఆలోచన అందరికీ నచ్చేస్తోంది. సోషల్ మీడియాలోనూ నెటిజన్ల ప్రశంసలందుకుంటోంది.

32 ఏళ్ల మోలీ హ్యారిస్ ప్రస్తుతం ఇద్దరు పిల్లలు తల్లి. అమెరికాలోని 'ఐవా' రాష్ట్రంలో నివసించేదామె. ఇల్లాలిగా, అమ్మగా తన బాధ్యతలు నిర్వర్తించేది. అయితే కొన్ని నెలల క్రితం ఆమె భర్తకు ఫ్లోరిడాలో ఉద్యోగం రావడంతో.. మోలీ కుటుంబం అక్కడికి మకాం మార్చింది. అక్కడ ఫెర్నాండినా బీచ్‌ను అనుకొని ఉన్న ఓ ఇంటిని కొనుగోలు చేసింది. ప్రస్తుతం మోలీ కుటుంబం ఈ ఇంట్లోనే నివసిస్తోంది.

**ఆ ఆలోచనతోనే!......** అయితే మోలీకి ఏదైనా కొత్తగా చేయాలన్న ఆసక్తి ఎక్కువ. కానీ ఇన్నేళ్లూ పిల్లల బాధ్యతల్లోనే నిమగ్నమైన ఆమె.. వారికి స్కూలుకెళ్లే వయసు రావడంతో తన అభిరుచిపై దృష్టి పెట్టాలనుకుంది. అంతేకాదు.. తాను చేసే పని వృథాను ఆరికట్టేలా, పర్యావరణహితంగా ఉండాలనుకుందామె. ఇదే తనతో ఫర్నిచర్ రీసైక్లింగ్ వ్యాపారం ప్రారంభించేలా చేసిందంటోంది మోలీ. ఫ్లోరిడాకొచ్చాకా.. నేను గుర్తించిన అంశాల్లో ఫర్నిచర్ వృథా ఒకటి. చాలామంది తమ ఇంట్లో పాతబడిపోయిన ఫర్నిచర్‌ను వీధుల్లో పడేయడం చూశా. వాటిలో విరిగిపోయిన బుక్‌షెల్ఫ్, డ్రెస్సింగ్ టేబుల్..వంటి పెద్ద వస్తువులు కూడా ఉన్నాయి. కొంతమంది చిన్న డ్యామేజ్ ఉన్నా వాటిని పక్కన పడేసేవారు. దీనివల్ల వృథా పెరిగిపోవడంతోపాటు పర్యావరణానికీ నష్టం వాటిల్లుతుందన్న విషయం నాకు అర్థమైంది. అందుకే వీటిని రీసైక్లింగ్ చేసి.. కొన్ని మరమ్మతులు చేసికొత్తవాటిలా మార్చాలన్న నిర్ణయానికొచ్చా. అయితే నా పిల్లల పసి వయసులో ఉన్నప్పుడు.. ఖాళీ సమయాల్లో పిల్లలకు సంబంధించిన కొన్ని అలంకరణ వస్తువుల్ని ఇలాగే కొత్తవాటిలా మార్చి విక్రయించేదాన్ని. ఆ ఆలోచనతోనే పెద్ద పెద్ద ఫర్నిచర్ పీసెస్‌కూ హంగులద్దాలన్న ఆలోచన వచ్చింది. సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాపారం ప్రారంభించింది.

**సొంతంగా నేర్చుకున్నా......** ఏ పని మొదలుపెట్టినా అందులో నైపుణ్యాలు గడిస్తేనే రాణించగలం. కానీ ఫర్నిచర్‌ను కొత్తవాటిలా మార్చే విషయంలో ఎలాంటి నైపుణ్యాలు, మెలకువలు తెలియకపోయినా.. తనదైన సృజనాత్మకతతో వాటికి హంగులద్దుతోంది మోలీ. 'పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దాలన్న ఆలోచన వచ్చిందే తడవు. దీనిపై చిన్న పాటి అధ్యయనం చేశా. యూట్యూబ్‌లో వీటికి సంబంధించిన కొన్ని ట్యుటోరియల్ వీడియోలు చూసి.. రీవ్యాంప్‌కు సంబంధించిన ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. 200 డాలర్లు (సుమారు రూ.16 వేలు) ఖర్చు చేసి శాండర్, స్ప్రేయర్, డ్రిల్ మెషీన్.. వంటివి కొనుగోలు చేశా. వీటి సహాయంతో డ్యామేజ్ అయిన ఫర్నిచర్ ఉత్పత్తుల్ని రిపేర్ చేస్తూనే.. పాత వాటికి కొత్త హంగులద్దుతున్నా.. వీటికి ఆధునికత తీసుకొచ్చేందుకు సొంత నక్రియేటివిటీతో పలు యాక్సెసరీస్‌నీ జోడిస్తున్నా. ఇలా నేను సేకరించిన పాత ఫర్నిచర్ వస్తువుల్లో సెకండ్ హ్యాండ్ ధరకు కొన్నవి కొన్నైతే.. రోడ్డు పక్కన పడేసినవి మరికొన్ని! వీటికి అవసరమైన మరమ్మతుల్ని బట్టి.. ఒక్కో ఫర్నిచర్ పీస్‌కు కొత్తదనం తీసుకురావడానికి కనీసం ఒక రోజు నుంచి గరిష్టంగా వారం రోజుల సమయం పడుతుంది. మొదట్లో ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురైనా.. ఆ తర్వాత నిలదొక్కుకోగలిగాను. ప్రస్తుతం నా వ్యాపారం నాకు సంతృప్తినిస్తోంది. కుటుంబానికి అదనపు ఆదాయంగానూ ఉపయోగపడుతోంది. ఇక మరోవైపు నా పిల్లలకూ తగిన సమయం కేటాయించగలుగుతున్నా. అంటోన్న మోలీ.. తాను రీవ్యాంప్ చేసిన ఫర్నిచర్‌ను తన వెబ్‌సైట్ వేదికగా, సోషల్ మీడియాలో విక్రయిస్తూ నెల తిరిగే సరికి రూ. లక్షన్నర వరకు సంపాదిస్తోందట!

**ఏదీ అసాధ్యం కాదు !.....** పాత ఫర్నిచర్‌కు కొత్త హంగులద్దతూ లక్షలు సంపాదిస్తోన్న మోలీ.. ఈ వ్యాపారం అంత కష్టమైంది కాదని, అలాగని సులభమూ కాదంటోంది. కొన్ని పనులు సులభంగా పూర్తవ్వచ్చు. మరికొన్ని కఠినంగా ఉండచ్చు. కానీ అసాధ్యమైతే కాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్ కూడా అంతే! కొన్ని పీసెస్‌కు కొత్త హంగులద్దడం సులభంగా పూర్తవుతుంది. మరికొన్ని కష్టంగా అనిపిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి పాత ఫర్నిచర్‌కే ఆధునిక హంగులద్దుతూ మరింత కొత్తగా మార్కెట్లోకి తీసుకురావాల నుకుంటున్నా. అలాగే ప్రస్తుతం మేము ఉంటోన్న ఇంట్లోనూ కొన్ని మార్పులు చేర్పులు చేయాలి. వాటి పైన నా దృష్టి సారిస్తా. అంటోంది మోలీ. ఇలా ఆమె రీసైక్లింగ్ చేసిన ఫర్నిచర్ వస్తువులు హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తన సృజనాత్మకతను చూసి చాలామంది నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

తద్వారా అమెరికా వ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగానూ మోలీ గుర్తింపు సంపాదించుకుంది.

**ఆన్‌లైన్‌లో పాఠాలు..** పాత ఫర్నిచర్‌ను కొత్త వాటిలా మార్చే క్రమంలో తాను తీసిన వీడియోల్ని సోషల్ మీడియా, యూట్యూబ్‌లలో పోస్ట్ చేస్తూ.. నెటిజన్లనూ ఈ దిశగా ప్రోత్సహిస్తోందామె. అంతేకాదు. ఫర్నిచర్ రీసైక్లింగ్, ఇంటి అలంకరణ.. తదితర అంశాలో చిట్కాల్నీ అందిస్తోంది మోలీ. ఇలా ఆమె వద్ద మెలకువలు నేర్చుకున్న కొందరు మహిళలు. తమ ఇంట్లోని పాత ఫర్నిచర్‌ని తామే స్వయంగా కొత్తవాటిలా మార్చుకోవడం మొదలుపెట్టారు. మరికొందరు ఇలాంటి వ్యాపారం కూడా ప్రారంభించారు. ఇలా పరోక్షంగా తోటి మహిళల్లో వ్యాపార మెలకువలూ నేర్పుతోన్న మోలీ.. గతంలో తన భర్త ప్రారంభించిన ఇంటి పునర్నిర్మాణానికి సంబంధించిన వ్యాపారంలోనూ తన వంతుగా సహాయం చేసింది.

# ఇంజినీరే జీవితం కాదు !



ప్రశ్న : మేము పేద వారము. పిల్లల్ని ప్రైవేటు స్కూళ్ళు, కాలేజీలలో చదివించే స్తోమత లేదు. మాకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. అమ్మాయి పదవతరగతి పాస్ అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల మంచి మార్కులు తెచ్చుకోలేకపోయింది. దీనితో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో సీటురాలేదు. ఎలాగైనా డాక్టరు లేక ఇంజినీరు కావాలని కోరుకుంటున్నది. అయితే ఆఖరికి హెచ్.ఇ.పి గ్రూపులో సీటు వచ్చింది. అతి కష్టం మీద హాస్టల్లో కూడా సీట్లు వచ్చింది. అయితే అమ్మాయి చాలా బాధపడుతున్నది ప్రైవేటు జూనియర్ కళాశాలలో కనీసం ఎంపిసి గ్రూపులో చేరి ఇంజనీరైనా కావాలంటోంది. మాకు ఆశక్తి లేదంటే ఏడుస్తోంది. తన కర్మఖాలి మాలాంటి పేదవారికి పుట్టాను అంటోంది. ఆమె లెక్కలు, సైన్స్‌లో కొంత వెనుకబడింది. సాంఘిక శాస్త్రంలోమంచిమార్కులు వచ్చాయి. ఆమె కోరినట్టు ప్రైవేటు కాలేజీలో చేర్పించలేము. ఆర్ట్స్ గ్రూపు చదివి గుమాస్తా ఉద్యోగం చేయడం కంటే మా వృత్తి చేయడమే మేలాటోంది. తన స్నేహి తులు కొందరు మంచి కాలేజీల్లో చేరారు. వారితో పోల్చుకుని బాధపడుతున్నది. కనీసం తన తమ్ముడిని అయినా మంచి పాఠశాల, కాలేజీలో చదివించ మంటోంది. ఆమె మాటలు వింటే ఆస్తి మూరడు ఆశ బారెడు అన్న సామెత గుర్తుకు వస్తోంది. నేను నా భర్త పదవ తరగతి వరకు చదువుకున్నాము. అయినా ఆర్ట్స్ గ్రూపులు చదివి చాలా గొప్పవారైన వారిని గూర్చి తెలుసు. ఆ మాట చెప్పితే ఆమె వినడం లేదు. చేతకాక సామెతలు చెప్పడం ఎందుకు అంటూ ఈసరించ కుంటోంది. ఈ దశలో ఆమెలో ప్రేరణ కలిగించే మార్గం చెప్పండి.

- ఒక సోదరి, చిత్తూరు జిల్లా

జవాబు : అమ్మా మీ సమస్య అర్థం అయింది. చాలా మంది విద్యార్థు లు, యువకులు ఆలోచనా విధానాలలో లోపం ఉంది. ఆశమూరెడు అర్హత చిత్తేడు అన్నట్లు మాట్లాడుతుంటారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు నిరంతరం కృషి చేయక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే మార్కులు రావు అన్నది నిజం కాదు. నిజానికి ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే ఎక్కువ విద్యార్హతలు ఉంటాయి. అతి కొద్ది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉండవచ్చు నేమో కానీ అందరూ బాగానే చెపుతుంటారు. అయితే విద్యార్థుల్లో శ్రద్ధ, కృషి, తెలివితేటలు నైపుణ్యాల లోపంవల్ల చదువులో వెనకబడుతుంటారు. కొందరు కొన్ని సబ్జెక్టుల్లో రాణించి, కొన్నింటిలో వెనకబడుతుంటారు. అలాంటి వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించి సరిదిద్దాలి,. అలాగే విద్యార్థులు కూడా స్వయంప్రేరణతో లోపాలను అధిగమించే ప్రయత్నం చేయాలి. అయితే సహజ సిద్ధంగా ఉన్న తెలివి తేటలు, నైపుణ్యాలకు అనుగుణంగా కోర్సులు ఎంచుకోవడం మంచి పద్ధతి మన సమాజంలో డాక్టరు, ఇంజినీరు వృతుల పట్ల ఎక్కువ మోజు ఉంది. మిగిలిన వృత్తులను గూర్చి ఆలోచించడం మానేశారు. ఉదాహ రణకు సుప్రీంకోర్టులో కొందరు సీనియర్ లాయర్లు ఒక గంట వాదించేందుకు 20 లక్షలకుపైగా తీసుకుంటారు మల్టీనేషనల్ కంపెనీలలో కీలక బాధ్యతలు నిర్వహించే వారు డాక్టర్లు, ఇంజనీరు కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఐఎఎస్ , ఐపిఎస్ చదివిన వారు సమాజం ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఉన్నారు. వీరంతా ఆర్ట్ గ్రూపు చదివిన వారే అన్నది గుర్తుపెట్టుకోవాలి. అతికొద్ది మంది సైన్స్ చదివి ఇతర వృత్తులు చేపట్టేవారు ఉన్నారు. కాబట్టి ఇంజినీరు మాత్రమే గొప్ప కాదన్న అవగాహన కల్పించండి

## కైతులకు పంట సాగు హక్కు పత్రాలు

కడప, జులై 15, ప్రభాతవార్త:



కౌలుకు భూమి సాగు చేస్తున్న ప్రతి రైతుకు పంట సాగు హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు ఖాజీపేట మండల తహసీల్దారు వెంకట మహాలక్ష్మీ, మండల వ్యవసాయాధికారి నాగార్జునలు తెలిపారు. చెముళ్లపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించి కౌలుకు భూమిని సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులను సంప్రదించి సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలని ఈ కార్డు పొందిన రైతులకు 11 నెలలు కాల వ్యవధి మాత్రమే భూమి సాగు చేసే హక్కు పత్రం ఉంటుందని తహసీల్దారు తెలిపారు. పంట సాగు పత్రం వల్ల పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, పంట మద్దతు ధర, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు లబ్ధి పొందవచ్చని మండల వ్యవసాయాధికారి నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి, వీఏఏ వెంకట కుమార్, రైతులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

జమ్మలమడుగు, జులై 15, ప్రభాతవార్త:




జులై 21న ఆషాఢమాసంలో వచ్చే గురుపౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం జమ్మలమడుగు పట్టణం మునిరెడ్డి కాంప్లెక్సు వద్ద త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం బుక్ స్టాల్ ద్వారా మరియు స్థానిక ప్రాంతంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. గురువు గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనెడి వారు. ఇది అంతం లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. ఆషాఢమాసంలో చంద్రుడు గుండ్రంగా సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురు పూజ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు నరసింహా, నాగరాజు, వెంకటరెడ్డి, చలపతి, రమణ, మల్లీశ్వరి, పూర్ణిమ, సందీప్, శివ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో కండక్టరు మృతి

జమ్మలమడుగు, జులై 15, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపో కండక్టరు సీజేటీ రాముడు ఆదివారం విధి నిర్వహణలో తనువు చాలించారు. ఆయన పార్థివదేహాన్ని ప్రజా రవాణా సంస్థ, కడప జోనల్, కార్యనిర్వహణాధికారి గిడుగు వెంకటేశ్వరరావు, కడప జిల్లా ప్రజా రవాణాధికారి పి.గోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు డిపో మేనేజర్ ప్రవీణ్, జమ్మలమడుగు డిపో సిబ్బంది మోరగుడి గ్రామంలోని వారి స్వగృహంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకటేశ్వరరావు, గోపాల్‌రెడ్డిలు రాముడు కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంస్థ తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఆరోగ్యకర జీవనానికి పరిశుభ్రత అవసరం

పీలేరు, జూలై 15 ప్రభాతవార్తః



అంటువ్యాధులు రాకుండా నిలువరించే టీకా వేసుకోవాలి, శుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య వివరించారు. సోమవారం పట్టణంలోని మహిళా సమాఖ్య భవనంలో సమావేశమైన వీఓ లీడర్సుకు అధిక వర్షాల ఆరోగ్య నియమాలు అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రమైన నీరు, గాలి, ఆహారం, పరిసరాలు, మనారోగ్యకర జీవనానికి ఎంతో అవసరమని లేనిచో నీళ్ల విరేచనాలు, టైఫాయిడ్, పచ్చకామెర్లు, జిగట విరేచనాలు, తదితర అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది, కావున ప్రజలు కాచి చల్లార్చిన, వడకట్టిన నీటిని లేదా శాస్త్రీయ పద్ధతిలో క్లోరినేసన్ విధానంలో శుద్ధిచేసిన నీటిని తాగాలి, ఆహారం భుజించాలని ఈగలు వాలిన పదార్థాలు తినరాదని, తినే ప్రతిసారి సబ్బుతో చేతులు శుభ్రంగా కడగాలని పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటించాలని కొండయ్య లీడర్స్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మణరెడ్డి, ఏఎన్ఎం విజయకుమారి, సీహెచ్ఓ ఆయేషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కువైట్ సెల్ఫీ వీడియో కథనానికి స్పందించిన ఎమ్మెల్యే

పీలేరు, జూలై 15 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి బీసీ కాలనీలో నివసించే శివ బ్రతుకుదెరువు కోసం కువైట్ వెళ్లి ఇబ్బందులు పడుతున్న సెల్ఫీ వీడియో చూసి చలించి స్పందించిన పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా గ్రామ సర్పంచి మహితశేషాద్రి రెడ్డి, తెదేపా నాయకులంతా కలిసి వారి ఇంటి వద్దకు వెళ్లి శివ భార్య పిల్లలను ఓదార్చి వారికి ధైర్యం నింపి నిత్యావసర వస్తువులు అందజేశారు. బాధితుడు శివను తన గ్రామానికి రప్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాసన సభ్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి బాధితుడు శివ స్వగ్రామానికి చేరుకుని ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తగిన ఆర్థికసాయం చేస్తూ ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వైకాపా సభ్యత్వానికి, పదవికి రాజీనామా

పీలేరు, జూలై 15 ప్రభాతవార్తః



రాజకీయ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడిగా చలామని అయి వివిధ పార్టీలలో పదవులు అలంకరించి గతంలో కాంగ్రెస్ పార్టీలో పీలేరు మేజర్ పంచాయతీ సర్పంచిగా పనిచేసిన హుమయూన్ గత కొద్దికాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం పొందడమే కాకుండా, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పదవి సైతం తీసుకుని వైకాపాలో కొనసాగించడం కొసమెరుపు, గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయవం సాధించడంతో వ్యక్తిగత కారణాలతో ఆరోగ్య సమస్యలతో హుమయూన్‌తో పాటు ఆయన సోదరులు షాజహాన్, జహంగీర్, సలీంలు సైతం సోమవారం వైఎస్సార్ పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపార్టీలో పనిచేసిన ఆపార్టీకి అనుగుణంగా పెద్దల ఆశీస్సులతో పార్టీల నియమాలకు కట్టుబడి పని చేశామని అయితే వ్యక్తిగత కారణాలతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా పత్రాలను వైకాపా రాష్ట్ర కార్యాలయానికి పంపినట్లు ఆయన తెలియజేశారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు యూజిసి హోదా

మదనపల్లె, జులై 15 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక అటానమస్(స్వయం ప్రతిపత్తి) యూజిసి న్యూఢిల్లీ ద్వారా హోదా లభించింది. ఈ మేరకు కళాశాల ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబులు సోమవారం విలేకర్లకు వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ళ పాటు కళాశాలకు ఈ హోదా ఉంటుందన్నారు. దీని వల్ల కళాశాల విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. యూజిసి గుర్తింపుపై కళాశాల సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## మార్కెట్‌యార్డులో రైతులకు సౌకర్యాలు ఉండాలి - ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 15 ప్రభాతవార్త :



దూర ప్రాంతాల నుంచి మార్కెట్‌యార్డుకు టమోటాలు తీసుకు వచ్చే రైతులకు యార్డులో సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే మార్కెట్‌యార్డులో రైతులు, అధికారులు, ట్రేడర్లు, లారీ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టమోటాల విక్రయాల నిమిత్తం ముందురోజు మార్కెట్‌కు వచ్చి రాత్రంతా యార్డులో ఉంటున్నారు కాబట్టి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. సాయంత్రం వేలల్లో వేలం పాటల నిర్వహణకు కూడా చర్యలు తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అధికారులు నిత్యం మండీ యజమానులతో సమావేశాలు నిర్వహించి రైతుల సంక్షేమానికిక్రృషి చేయాలన్నారు. లారీ ఓనర్లు కూడా సహకరించాలన్నారు. తొలుత కోళ్ళబైలు-2 గ్రామ పంచాయితీలో నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సచివాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు. అనంతరం గుంటివారిపల్లెను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రూరల్ మండలంలోని కట్టుబావి పాఠశాల నందు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

## న్యాయం చేయండి ఆర్డీఓకు విన్నపం

మదనపల్లె, జులై 15 ప్రభాతవార్త :



తన వ్యవసాయభూమి ఇతరులు అన్యాక్రాంతం చేశారని బాధితుడు కె.కమాల్‌సాహెబ్ సోమవారం ప్రజాస్పందనలో ఆర్డీఓ హరిప్రసాద్‌కు విన్నవించారు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి. కురబలకోట మండలం అంగళ్ళు రెవెన్యూ గ్రామం నందిరెడ్డిగారిపల్లె సర్వే నెంబర్ 612పైకి 0.9సెంట్లు భూమి మాకు హక్కు అనుభవంలో ఉందన్నారు. ఈ భూమిపై 1975లో మా తండ్రి షేక్‌ఖాదర్‌సాహెబ్ పేరుపై భీఫామ్ పట్టా మంజూరు చేసి ఉన్నారన్నారు. అప్పటి నుంచి ఈ భూమిని వ్యవసాయం చేసుకొంటూ జీవనం పొందుతున్నామన్నారు. ఏడాది క్రితం అదే గ్రామానికి చెందిన మహబూబ్, అక్బరీ వీరి బంధువులు అన్యాయంగా తమ భూమిని ఆక్రమించుకొని రాత్రికి రాత్రే రేకులషెడ్డు వేశారన్నారు. గతంలో ఈభూమిపై సర్వేనిమిత్తం తహశీల్దార్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ భూమిని తనకే దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బి.కొత్తకోట ఈఓకు దేవాదాయశాఖ కమీషనర్ నోటీసులు

దేవుని మాన్యం భూముల్లో అవకతవకలు

బి.కొత్తకోట, జులై 15 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలోని దేవాదాయశాఖలో పనిచేస్తున్న ఈఓ మునిరాజుకు దేవాదాయశాఖ కమీషనర్‌చే నోటీసులు జారీ చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో దేవాదాశాఖకు చెందిన 1726/1, 1840 సర్వేనెంబర్‌లు కలిగిన భూమిలో ఇసుకను అక్రమంగా గత ప్రభుత్వ హాయంలోన తరలించిన అనేకమార్లు దేవాదాయశాఖ కమీషనర్, డిప్యూటి కమీషనర్, రీజనల్ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్‌లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై లోకాయుక్తలో కేసు వేసిన చిట్టా రామక్రిష్ణారెడ్డి లోకాయుక్తనుంచి దేవాదాయశాఖ కమీషనర్‌కు బి.కొత్తకోట దేవాలయశాఖ ఈఓ మునిరాజుకు నోటీసులు జారీ చేసింది. అక్రమంగా ఇసుక కోట్లాదిరుపాయలు తరలించినా ఈఓ మునిరాజు స్పందించకపోవడంపై ఈఓకు ముడుపులు ముట్టాయని పిర్యాదులు అందడంతో నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇంతేకాకుండా బెంగుళూరు రోడ్డులనో నల్లగంగమ్మ మాన్యంలో సర్వేనెంబర్ 326, 329లో ఏడు ఎకరాల్లో ఎటువంటి వేలంపాటలు నిర్వహించకుండా ఇటుక బట్టీలు, నర్సరీలు, మెకానిక్ షెడ్డులకు, గ్రానైట్ వ్యాపారస్తులకు స్థలాలు కేటాయించి లక్షలాదిరుపాయలు వసూలుచేస్తున్నారు. ఇలా ఎన్నో దేవాదాయశాఖకు అధికశాతంలో సొమ్ము చేసుకొన్నాడని చిట్టా రామక్రిష్ణారెడ్డి ఆరోపించారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్తాయిలో విచారణ చేపట్టి రికవరీ చేయాలని ఆయన కోరారు.

## వ్యవసాయ సాగులో మెలుకవలు పాటించండి - ఏఓ



మదనపల్లె, జులై 15 ప్రభాతవార్త :

రైతులు వ్యవసాయసాగులో మెలుకవలు పాటించాలని వ్యవసాయ అధికారి నాగప్రసాద్ తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని వేంపల్లి, చీకలబైలు రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉద్యాన శాఖ అధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డిలతో ఆయన కలసి రైతులకు వ్యవసాయసాగుపై చేపట్టాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఖరీఫ్ పంట సాగునందు వేరుశెనగ, టమోటా సాగులో చేపట్టాల్సిన జాగ్రత్తలు, విత్తనశుద్ధి, పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకొని వచ్చిన ఫలితాల ప్రకారం ఎరువులు వాడాలని సూచించారు. జీవన ఎరువులు వాడకం చేపట్టాలని తెలిపారు. సూక్ష్మ నీటిపారుదల టమోటా సాగువల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈకార్యక్రమంలో ఉద్యాన సహకురాలు కుసుమ, చీకలుబైలు వ్యవసాయ సహాయకురాలు తేజ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ మృతి

సంతాపం తెలిపిన జర్నలిస్టులు

రామసముద్రం, జులై 15 ప్రభాతవార్త :



పుంగనూరు నియోజకవర్గ పాత్రికేయునిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ మొదిలియార్ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం తన స్వగృహంలో గుండెపోటు రావడంతో పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్సల నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందారు. శ్రీనివాస మొదలియార్ వార్త, సూర్య, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ వంటి ప్రముఖ దిన పత్రికల్లో పనిచేశారు. పత్రికా రంగంలోనేకాకుడా ప్రజాసేవలోనూ, సబ్‌రిజిష్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంటురైటర్‌గా. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయాలసీస్ కేంద్రానికి అవసరమైన స్థల సేకరణలో శ్రీనివాస్ మొదలియార్ విశేష కృషి చూపడంపై డాక్టర్ శివ నివాళులర్పించారు. జర్నలిస్టు మరణం పట్ల పుంగనూరు, రామసముద్రం, మదనపల్లెలో జర్నలిస్టులే కాకుండా మొదలినయార్ల సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈయన బౌతికాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బి.కొత్తకోట, జులై 15 ప్రభాతవార్త :

బి.కొత్తకట మండలంలోని గుమ్మసముద్రం వంకలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని వ్యక్తిని అరెస్టు చూసి ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం పంచాయతీ ఒడిగలవారిపల్లె గ్రామ సమీపంలో గుమ్మసముద్రం వంకలో గండువారిపల్లెకు చెందిన చలపతి ఇసుకను ట్రాక్టర్‌లోకి లోడు చేస్తుండగా పోలీసులు అడ్డుకొని పర్మిషన్ ఉందా అని ప్రశ్నించారు. పర్మిషన్ లేకపోవడంతో ఎస్ఐ ఉత్వర్వుల మేరకు ఇసుకతో ఉన్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి చలపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మదనపల్లెక్రైం, జులై 15 ప్రభాతవార్త :

మదనపల్లె-బెంగుళూరు జాతీయ రహదారి చీకలబైలు చెక్ పోస్టు సరిహద్దు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పెద్దమండ్యం మండలం బట్టవారిపల్లెకు చెందిన ఎర్రగొల్ల వెంకటరమణ, శివమ్మ దంపతుల కుమారుడు మోహన్(18), అదే గ్రామానికి చెందని ఎర్రగొల్ల రెడ్డప్ప కుమారుడు సాయికుమార్(23)లు కలసి దిచక్రవాహనంలో బెంగుళూరుకు వెలుతుండగా బస్సు ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకొన్న తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మోహన్ ఇంటర్‌మీడియట్, సాయికుమార్ డిగ్రీ పూర్తి చేశాడు. అసుపత్రి వద్ద కుటుంబసభ్యులు, గ్రామస్థులు కన్నీటిపర్యాంతంతో రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## విద్యార్థులపై ఇంత నిర్లక్షమా

లక్కిరెడ్డిపల్లె, జులై 15, ప్రభాతవార్త:

అంబెడ్కర్ భాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరు 75 శాతం దళిత విద్యార్థులు ఈ పాఠశాలలో కొన్ని సంవత్సరాలు త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు దళిత విద్యార్థులంటే ఇంత నిర్లక్షమాని దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లెలో అంబెద్కర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు హాస్టల్ సరైన వసతులు లేవని ఇక్కడ రాత్రిపూట ఉపాధ్యాయులు కోటర్స్లో ఉండరని స్టదావర్లో ఒక్క మేడం మాత్రమే ఉంటుందని విద్యార్థులు చెప్పారని ఆయన తెలిపారు. అంతే కాకుండా 2024-25 విద్యా సంవత్సరంలో 18 మంది విద్యార్థులు 10వ తరగతి ఫేయిల్ అయ్యారని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం దళిత విద్యార్థులంటే ఇంత నిర్లక్షమా అని ప్రిన్సిపల్ విజయతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో త్రాగునీరు లేక విద్యార్థులు ఇక్కడే బోరుకు వస్తున్న అరకొర నీరు తాగడం వలన ప్రతి రోజు విద్యార్థులు ఆసుపత్రికి పాలవుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఉన్న నీరు ఫ్లోరైడ్ 90 శాతం ఉందని ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెల్లాలని ప్రిన్సిపల్కు తెలియజేశారు. కోటర్స్ ఉపాధ్యాయులు ఉండడంలేదని విద్యార్థులు చెబుతున్నారని ఆయన ప్రిన్సిపల్ను అడిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అంబెద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళితవేదిక ఉప మండలాధ్యక్షుడు నాగేశ మండల కన్వీనర్ బిరుదు ప్రసాదుకు కన్వీనర్ గంగపల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.2,83,655

లక్కిరెడ్డిపల్లె, జులై 15, ప్రభాతవార్త:

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి హుండీ ఆదాయం 2,83,655 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ మరుతి ప్రసాదు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా దేవాధయ ధర్మాధయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం గంగమ్మ తల్లి ఆలయంలో హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ హుండి ఆదాయం నాలుగు వారాలకు సంబందించినదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య. ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు సరైంది కాదు

కడప వైద్యవిభాగం, జులై 15, ప్రభాతవార్త:

రాజ్యాంగం వచ్చి 75 సంవత్సరాలైనా ఇంకా దళితులపై దాడులు జరగుతూనే ఉన్నాయని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్, టీడీపీ నాకులు పందిటి దేవిడ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామం ఎస్సీ మాల కులానికి చెందిన కదిరి ప్రభాకర్ అనే 55 సంవత్సరాల వయసు గల వ్యక్తిపై రెడ్డి కులానికి చెందిన వారి ఇంటి అరుగుపై కూర్చున్నాడని కుల దుహంకారంతో వవేడి నూనె పోసిన గజ్జల వెంకట సుబ్బారెడ్డి అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దం శ్రీనివాసులు, చిన్న పాల్గొన్నారు.

## మంజూరైన ప్రభుత్వ గృహాలను డిసెంబర్‌లోగా పూర్తి చేమాలి : ఎంపీడీఓ



వీరబల్లి, జులై 15, ప్రభాతవవార్త :

2023-23 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన ప్రభుత్వ గృహాలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు, మండల ఇంజనీరింగ్ సిబ్బందికి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022-23 సంవత్సరమునకు సంబంధించి మండలంలోని 1043 పక్కా గృహాలు మంజూరు కాగా వాటిలో 667 పక్కా గృహాలు మాత్రమే పూర్తి అయినట్లు ఆయన చెప్పారు. మిగిలిన 367 గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. అందుకు కావాలసిన మెటీరియల్, సిమెంట్, ఇసుక కడ్డీలు డబ్బులు, ఇవ్వడానికి అధికారులు సిద్ధంగా ఉండారన్నారు. వివిధ దశలలో ఉన్న గృహాలను డిసెంబర్‌లోగా పూర్తి చేయలేకపోతే ఆ ఇండ్లను రద్దు చేయడమే కాకుండా ఎటువంటి బిల్లులు ఇవ్వమన్నారు. ఇది గమనించి ప్రతి లబ్ధిదారుడు త్వరితగతిన తమకు మంజూరైన పక్కా గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమమంలో హౌసింగ్ ఏఈ వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

రామాపురం, జులై 15, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి అన్నారు. రామాపురం మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైనా ఈ పథకానికి 18 సంవత్సరాల నుంచి 55 ఏళ్ల లోపు వారు అందరూ అర్హులే అన్నారు. రూ.110 చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తరువాత పాలసీదారుడు ప్రమాదవశాత్తు 50% వికలాంగుడిగా మారితే రూ.2.50లక్షలు, వంద శాతం వికలాంగుడైతే రూ.5లక్షలు పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. పాలసీదారుడు సహజ మరణం పొందితే రూ.1.30లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6లక్షలు ఇన్సూరెన్స్ వస్తుందన్నారు. వివరాలకు మండలంలో ఎంపీడీవో తహసీల్దారును లేబర్ ఆఫసును సంప్రదించి అందరూ లేబర్ ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రమాదాలను నివారించండి

కడప లీగల్, జులై 15, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనదారులు, పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగ (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపీ పిల్ నంబరు 116/2024లో ఆదేశాల జారీ తదితర అంశాలపై అవగాహన కోసం కడప ఆర్టీసీ బస్టాండు నందు న్యాయ విజ్ఞాన సదస్సు ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ప్రత్యూషలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి, సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించడండి, హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేయకండి వమీ కోసం మరియు మీ కోసం నిరీక్షిస్తున్న వారి కోసం ద్విచక్ర వాహనదారుడు తమ ప్రానాలను కాకుండా కుటుంబ క్షేమాన్ని గుర్తించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని, అతి వేగం ప్రమాదకరమని తదితర విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభాకర్ ఒంటిపై వేడి నూనె పోసిన వారిని శిక్షించాలి

కడప కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:



ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామ నివాసి కదిరి ప్రభాకర్(55)పై అదే గ్రామానికి చెందిన వ్యక్తి వేడి నూనె పోయడం దారుణమని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచినూరు హరికృష్ణ అన్నారు. ఈ మేరకు సోమవారం కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రభాకర్‌ను బీజేపీ ఎస్సీ సెల్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితునికి అండగా ఉంటామన్నారు. మానవత్వం మరిచి అరుగుపై కూర్చోని ఉన్న ప్రభాకర్ ఒంటిపై వేడి నూనె పోయడం సహించరానిదన్నారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి అనంత కేశవ, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, నాయకులు బాలకృష్ణ, వాసు, శీను, సుభాష్ పాల్గొన్నారు.

## షరబత్, పానకం పంపిణీ

కడప కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:



కడప నగరం 28వ డివిజన్ హబీబుల్లా వీదిలో పీర్ల పండగ సందర్భంగా టీడీపీ నాయకులు అల్లా బకాష్ ఆధ్వర్యంలో షరబత్, పానకం సోమవారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ టీడీపీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా హాజరై షరబత్ పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి, కుమార్, అబ్దుల్లా పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నదానం

కడప కార్పొరేషన్, జులై 15, ప్రభాతవార్త:



నిరాశ్రయులకు, పేదలకు, వృద్ధులకు, అనాథలకు అన్నదానం నిర్వహించడం, సేవ చేయడంలో నిజమైన సంతృప్తి ఉందని బీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీచు నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. అన్ని దానాల్లో కంటే అన్నదానం మిన్న అని భావిస్తూ ప్రతి ఎల 2వ సోమవారం కడప రిమ్స్‌లో నాగేశ్వర స్వామి ఆశీస్సులతో బీఎన్ఆర్ ఫౌండేషన్ వాలంటీర్ల సహకారంతో బీచు సురేష్‌కుమార్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బబీఎన్ఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు హరి నారాయణరావు, శ్రీనివాసులురెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

## మైదుకూరు రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రొద్దుటూరు క్రైం, జులై 15, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరులోని మైదుకూరు రోడ్డులో బంగారు పని చేసే శ్రీమంతుల శ్రీకాంత్(38) ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కృతుంగా రెస్టారెంట్‌కు ఎదురుగా ఉండే రోడుకు అటువైపు ఒక పెద్ద గోడౌన్ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. ఈ గోడౌన్ ఎదురుగా సుమారు రోడుకు సగ భాగానికి పైగా అడ్డంగా ఇసుక, కంకర కలిపి ఉన్న కుప్పలు వేయడంతో ఆ ఇసుక దిబ్బ ఈ ప్రమాదానికి కారణమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# అర్హులందరికి కౌలు రైతు కార్డులు అందిస్తాం-ఎంఆర్ఓ, ఏఓ

**ముద్దనూరు, జూలై 15, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల సిబ్బందితో పంట సాగు హక్కు పత్రాల పురోగతి గురించి సోమవారం నాడు సమావేశాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ బి.సువర్ణా దేవి మరియు మండల వ్యవసాయ అదికారి మారెడ్డి. వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సువర్ణ దేవి మాట్లాడుతూ సొంత భూమి లేకుండా కౌలుకు తీసుకొని సాగు చేసే ప్రతి రైతులు కౌలు కార్డులు అందించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి సిబ్బంది త్వరగా కౌలు కార్డులు ఇప్పించాలని తెలిపారు. భూ యజమానులు కౌలు రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కౌలు కార్డుల ప్రక్రియను అందరూ బాధ్యతగా భావించి ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్స్‌ను పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. ప్రతి గ్రామంలో కౌలు రైతులకు గుర్తించి ప్రతి ఒక్కరికి కౌలు పత్రాలను అందించి ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను కౌలు రైతులు లబ్ధి పొందిన రైతులకు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందే వివిధ రకాల పథకాల గురించి అవగాహణ కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా భూ యజమానులు నిరభ్యరంతరంగా కౌలు రైతులకు సహకరించాలని కోరారు. కౌలుకు చేసుకునే రైతులు భూ యజమాని పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ముబైల్ నెంబరు, వివరాలు సేకరించి సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారికి అందజేసినట్లయితే అన్ని పరిశీలించి కౌలు కార్డులు అందజేస్తారని తెలిపారు. ప్రతి రైతుకు కౌలు కార్డుల గురించి పూర్తి అవగాహణ కల్పించి ప్రయోజనము చేకూరేలా పని చేసి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఏసోబు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఆయా గ్రామాల రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో
# ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం




**రాయచోటి, జులై 15, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం, కృషి, పట్టుదల ధనాత్మక ఆలోచన, ఒత్తిడిని జయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని భావవ్యక్తీకరణ, నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటి వారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకొని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళాశాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో డెటా ఎంట్రీ మరియు కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త:**



పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మున్సిపల్ అధికారులను సూచించారు. పారిశుద్ధ్య పనులపై సోమవారం పురపాలక కార్యాలయం నందు కమీషనర్ రఘునాథ రెడ్డి, పారిశుద్ధ్య విభాగాల అధికారులతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువలు యందు మురికి తీయుటకు కావలసిన అంచనాలను తయారు చేయాలని చెప్పారు. పారిశుధ్యానికి ఉపయోగించే వాహణాల పరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ఇంటింటి కసువు సేకరణ ఖచ్చితంగా జరగాలని ఆదేశించారు. మాస్టప్ ప్లాన్ ప్రకారం ప్రధాన కాలువలను ఆక్రమించిన ప్రాంతాలను పరిశీలించాలని కమీషనర్ ఆదేశించారు. ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు జరపాలని, పట్టణంలో హోటళ్లు, రెస్టారెంట్లలో అమ్మకం జరిగే ఆహార నాణ్యతపై ప్రతి రోజు పరిశీలన జరగాలని, కుక్కల బెడద నివారించాలన్నారు. సమావేశం అనంతరం స్థానిక గాంధీ పార్కును పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో పై విద్యార్థులకు అవగాహన

**రైల్వేకోడూరు,జులై 15,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ శక్తి భవన్ లో సోమవారం నూరు రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా బాలికోన్నత పాఠశాల లోని భేటీ బచావో బేటి పడావో.బాల్య వివాహాల అనర్థాలపై డయేరియా నివారణ పై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి మహిళలకు వన్ స్టాప్ సెంటర్ గురించి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడం,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన భేటీ బచావో బేటి పడావో పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్,ఏసి డిపిఓ సరళా దేవి,అంతా చంద్ర వన్ స్టాప్ సెంటర్ చంద్రకళ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం

**రైల్వేకోడూరు,జులై 15,ప్రభాతవార్త:**




రైల్వేకోడూరు పట్టణంలోని గిరిజమ్మ వీధిలో ఉన్న గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు గ్లోబల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎండిసి సిపిఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువత లోని ప్రతిభను గుర్తించి అవసరమైన శిక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఏపీ ఎండీసీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపీ ఎం డి సి ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.అదే విధంగా యువతకు మహిళలకు ఉపయోగపడే విక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు మంగంపేట నందు టైలరింగ్ మగ్గం వర్క్ నందు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు పాలింకోట పద్మావతి హారిక, పవిత్ర, గంగాదేవి మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్‌తో పారిశ్రామికాభివృద్ధి

**రైల్వేకోడూరు,జులై 15,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక అభివృద్ధిని ఏర్పాటు చేయడంలో చంద్రబాబు నాయుడికి సాటి రారని ముఖ్యంగా ఆయన ప్రమాణ స్వీకారానికి పారిశ్రామికీకరణ అధినేతలు ఎంతోమంది వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యంగా చంద్రబాబు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రపంచ దేశాలకు తెలుసని ఆయన అన్నారు.రాఘవరాజపురం టిడిపి కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉత్తిత్తి మాటలతో కాలయాపన చేసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిందే చేస్తాడని ఇది తెలుగు రాష్ట్రాలకు తెలుసునని ఆయన చేసే ప్రతి పనిలోనూ నిజాయితీ ఉంటుందని అన్నారు.అమరావతి సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంలో అమరావతి రైతులు అవధులు లేవని అన్నారు. అదే విధంగా రైల్వేకోడూరు నియోజవర్గంలోని ఐదు మండలాలలో పెండింగ్ సమస్యలపై ప్రత్యేకంగా చంద్రబాబుతో చర్చించి తప్పక అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేసి చెప్పిన మాటకు కటుబడి పని చేస్తామని రూపానంద రెడ్డి అన్నారు.రైతులు పడుతున్న శ్రమలను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్ తదితర వాటిపై దృష్టి సాధించి రానున్న కాలంలో రైతు ప్రభుత్వంగా పనిచేస్తామని రూపానంద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తళ్ళెం వెంకటరమణారెడ్డి, ఎన్ఎస్ఆర్, తిరుపతి శేఖర్ సుబ్బరామిరెడ్డి నాగేశ్వరెడ్డి వేణుగోపాల్ రెడ్డితో పాటు టిడిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# దళిత గర్భిణీపై ఎస్సై ప్రతాపం

**కడప వైద్యవిభాగం, జులై 15, ప్రభాతవార్త:**



దళిత మహిళ అని చూడకుండా అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ఎస్సై నాయక్ చిందులేసి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఓబులవారిపల్లె మండలం, చిన్నఓరంపాడు నివాసి దార్ల సారమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడారు. తన భర్త ఆనందబాబును కృష్ణా నగర్‌కు చెందిన జంగిటి సుభద్ర ట్రాప్ చేసి రూ.లక్ష తీసుకొని మోసం చేయడం జరిగిందన్నారు. అప్పటి ఎస్సై మోహన్‌గౌడ్ సుభద్రలు కుమ్మక్కై రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేధింపులకు గురి చేశారన్నారు. వారి మాటలు విని వేధింపులు భరించలేక డబ్బులు చెల్లించామన్నారు. ఇటీవల కాలంలో ఎస్సై నాయక్, కానిస్టేబుల్ ఆకేఫ్‌లు తన ఇంటికి వచ్చి ప్రతి రోజు బెదిరిస్తున్నారని మీరు పెట్టిన కేసులను వెనక్కి తీసుకోమని డిమాండ్ చేశారన్నారు. తాను 8 నెలల గర్భవతిని, నా భర్త మరియు నా కుమారుడులను చిత్రహింసలకు గురి చేశారన్నారు. ఆ సమయంలో నేను స్టేషన్‌కు వెళ్లి ప్రశ్నించగా మాలదాన అని ఇంకా బూతులు మాట్లాడి సుభద్ర బంధువుల ముందే ఎస్సై నాయక్ నా కడుపు మీద బూటు కాలితో తన్నడంతో తీవ్ర రక్తస్రావం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు, నా భర్తకు ప్రాణ హాని ఉందని తమను కాపాడాలని కోరారు. ఉమ్మడి కడప జిల్లా సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు చౌడవరం సుబ్బనరసయ్య మాట్లాడుతూ ఎస్సై నాయక్‌పై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేసి హోంమంత్రికి ఫిర్యాదు చేస్తామన్నారు. నాయక్ గతంలో పనిచేసిన ప్రతి మండలంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మండల నాయకులు కొరముట్ల వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఎస్సై నాయక్ లాంటిచీడ పురుగులు పోలీసు శాఖలో ఉండకూడదన్నారు. తగిన న్యాయం జరగకపోతే ఆత్మహత్యలు శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించను

**తంబళ్లపల్లె, జులై 15, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలోని సచివాలయ అధికార యంత్రాంగం తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు హెచ్చరించారు. సోమవారం ఆయన ఎంపీడీవో కృష్ణమూర్తితో కలిసి సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, స్థానిక ప్రజల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్య కాలంలో డయేరియా విజృంభిస్తోందని అధికారులు తాగునీటి వనరుల శుభ్రంతో పాటు పారిశుద్ధ్యం మెరుగు, మౌలిక సదుపాయాల కల్పన, దోమల నివారణకు వైద్య సిబ్బంది సహకారంతో మలాథియన్ పిచికారి చేపట్టాలన్నారు. అధికారులు గ్రామాల్లోని ప్రతి గడపను సందర్శించి వారి సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ సమీక్షలో ఈఓఆర్డీ దిలీప్ కుమార్ నాయక్, కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**దువ్వూరు, జులై 15, ప్రభాతవార్త:**



మండలంలో ప్రజల నుండి వచ్చే వివిధ రకాల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీఓ సుగుణ తహసీల్దార్ ఉమారాణిలు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజల నుండి వచ్చిన వివిధ రకాల సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కువగా భూ సమస్యల పైన ధరఖాస్తులు వస్తున్నాయని వాటిని త్వరగా పరిష్కరిస్తామన్నారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులచే జరిగిన వీడిఆయో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అయితే కొంతమంది మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరుకాకపోవడం వివేశం, వీరిపై జిల్లా అధికారులకు నివేదిక పంపుతున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

# తల్లికి వందనం పథకం తెదేపా కూటమి ప్రభుత్వం దగా

**కమలాపురం, జులై 15, ప్రభాతవార్త:**




ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు ఆర్భాటంగా అట్టహాసంగా ప్రచారం చేసిన టీడీపీ కూటమి మరోసారి దగా చేస్తోంది. పిల్లలు, తల్లులను పచ్చిగా మోసం చేస్తోంది. అది తల్లికి వందనం కాదు, పిల్లలు, తల్లులకు పంగనామం అన్నట్లుగా వ్యవహరిస్తూ టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలందరినీ వంచనకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, రాష్ట్ర నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైస్‌చైర్మన్లు మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, సాదిక్, వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, టౌన్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, మాజీ మైనార్టీ కమిషన్ సభ్యులు హిదయతుల్లా పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ స్థలం పరిశీలన



**కమలాపురం, జులై 15, ప్రభాతవార్త:**

2019లో మంజూరైన అన్న క్యాంటీన్ స్థలాన్ని జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మున్సిపల్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**పెండ్లిమర్రి, జులై 15, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి జూనియర్ కాలేజీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు సోమవారం ఆ కళాశాల ప్రిన్సిపల్ కె.ఇందిరా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు ప్రతిభావంతులు అవుతారని కళాశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు ఉండడమే ఇందుకు కారణమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 22 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడంతో వారికి యూనిఫాంను వేణుగోపాల్ అందజేశారు.

# విద్యార్థులకు కిట్లు పంపిణీ

**కలికిరి, జులై 15, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ యల్లంపల్లి, మర్రికుంటపల్లె యూపీ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన కిట్లు సోమవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ జయప్రకాష్‌లు పంపిణీ చేశారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిపాం, విద్యా సామగ్రి మంజూరు చేసింది. వాటిని సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు చేర్పించే అంశంపై పంచాయతీలోని పురవీధుల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వమించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు చాముండేశ్వరమ్మ, వెంకటరమణారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శివోహం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 15, ప్రభాతవార్త:**



శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్న ప్రసాద సేవ నిర్విరామంగా కొనసాగుతోంది. సంఘం సభ్యుల సహకారంతో సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. దాదాపు 500మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం తరపున అన్నప్రసాద సేవ నిర్వహిస్తున్నామని, ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్విరామంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటి సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోండి-సీఐ

**ముద్దనూరు, జులై 15, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండల పరిధిలోని మంగపట్నం గ్రామంలో ప్రత్యేకంగా నిర్వహించే మొహరం వేడుకలలో ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. మండలంలోని ముస్లిం సోదరులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే మొహరం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, గ్రామ ముస్లిం సోదరులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా సామాగ్రి పంపిణీ

**ఖాజీపేట, జూలై 15, ప్రభాతవార్త:**



అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో "విద్యా జ్యోతి" కార్యక్రమంలో భాగంగా ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాల గ్రామ పంచాయతీ కొత్త పుల్లూరు యానాది కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మాదె గురుశంకర్ రెడ్డి(అగ్నిమాపక శాఖ ఉద్యోగి) ఆర్థిక సహాయంతో 50మంది పేద విధ్యార్థులకు పలకలు, బలపాలు, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, మెందర్లు మొదలను విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పశువైద్యాధికారి బాబు రామచంద్ర మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేద విధ్యార్థులకు విధ్యాభివృద్ధికి విద్యా సామాగ్రి పంపిణీ చేయడం సంతోషించదగ్గ విశయం అని, విధ్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి గురువులు చెప్పిన విధంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు, గురు వులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధిలు వాగ్దాడం శివశంకర్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ కార్యదర్శి వేములూరి మాలకొండయ్య ఆచారి, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శివశంకర్‌బాబు, ప్రతాప్, నెహ్రూ యువకేంద్రం వాలంటరీ నరేష్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు అందజేస్తాం

**ఖాజీపేట, జూలై 15, ప్రభాతవార్త:**



కౌలుకు భూమి సాగు చేస్తున్న ప్రతి రైతుకు పంట సాగు హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు ఖాజీపేట మండల తహసీల్దార్ వెంకట మహాలక్ష్మి, వ్యవసాయ అధికారి నాగార్చనలు తెలిపారు. చెముళ్ళపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి కౌలుకు భూమిని సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులను సంప్రదించి సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని అన్నారు. ఈ కార్డుపొందిన రైతుకు 11నెలల కాల వ్యవధి మాత్రమే భూమి సాగు చేసే హక్కు పత్రం ఉంటుందని తహసీల్దార్ తెలియజేశారు. పంగ సాగు పత్రం వల్ల పంట నష్ట పరిహారం, ఇన్సూరెన్స్, పంట మద్దతు ధర, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు లబ్ధి పొందవచ్చని మండల వ్యవసాయాధికారి నాగార్చన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి, వీఏఏ వెంకట కుముంద, రైతులు, వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో దళితులపై దాడి దారుణం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త:**



ఒంటిమిట్ట విశయంలో గజ్జల వెంకట సుబ్బారెడ్డి అనే వ్యక్తి ప్రభాకర్ అనే దళితుడిపై నూనె పోసి దాడి చేయడం అమానుషం అని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని, ఈ విశయంలో తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నదని, కూటమి ప్రభుత్వం తక్షణం ఈ విశయంపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, భారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాయలసీమ అధ్యక్షుడు రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మొహరం సందర్భంగా పానకం పంపిణీ

**కడప వైద్యవిభాగం, జులై 15, ప్రభాతవార్త:**

కడప నగరం హబీబుల్లా వీధి బాలకృష్ణ,జూనియర్ ఎన్టీఆర్ ప్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో మొహరం పీర్ల పండగ సందర్భంగా భక్తులకు పానకం పంపిణీని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు తెదేపా నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డిలు మాట్లాడుతూ ఏటా మొహరం పీర్ల పండగ సందర్భంగా పాతియా చేసిన అనంతరం పానకం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, మైనార్టీ సెల్ యువ నాయకులు అబ్దుల్లా, రాయల్ కరీముల్లా, సంధా నరేంద్రకుమార్, లాయర్ వేణుగోపాల్, రవి, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.